జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 23 సెప్టెంబర్ 2025 పేజీలు : 14




2 లో..

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## భూసేకరణ ప్రక్రియను ఈ నెలాఖరులోగా
# పూర్తి చేయాలి

రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశం

భూ సేకరణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



నల్గొండ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి) : జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మిగిలిపోయిన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం ఆయన సచివాలయం నుండి జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన భూ సేకరణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దసరా పండుగకు ముందే అన్ని జాతీయ రహదారుల భూ సేకరణ పనులు పూర్తి కావాలని చెప్పారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించి పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని ...మిగతా 2లో

## డెక్కన్ ఫ్యాక్టరీలో యుపి కార్మికులు పోలీస్‌లపై రాళ్ళ దాడి


2 లో..

- ఫ్యాక్టరీ లో యు పి కు చెందిన కార్మికుడు మృతి....
- నష్టపరిహారం విషయంలో మేనేజ్మెంట్ తో గొడవ దిగిన కార్మికులు....
- పరిస్థితి అదుపుచేయబోయిన పోలీసుల పైనా దాడికి దిగిన ఆందోళన కారులు...
- పోలీసులను పరుగులు పెట్టించి కర్రలతో కొట్టిన ఆందోళన కారులు...
- ప్రాణ భయంతో ఘటనా స్థలం నుంచి పరారైన పోలీసులు


2 లో

## మాజీ డిఎస్పి నళినిని కలసిన కలెక్టర్ హనుమంతరావు

## ప్రజావాణికి
# 61 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను జిల్లా అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు తో కలిసి ప్రజవాణి లో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నా వాటిపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.నేడు నిర్వహించిన ప్రజవాణి లో భూములకు సంబంధించి 23 ఫిర్యాదులు,డి పి ఓ కి 7,మున్సిపల్ కమిషనర్ లకి 5, ఎంప్లాయిమెంట్ అధికారికి 5, ఎంపీడీవోలకు 4,ఇతర అధికారులకు 17 ఫిర్యాదులు,మొత్తం 61 ఫిర్యా దులు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.




2 లో..

## ఈనెల 23న బుద్ధవనంలో బతుకమ్మ ఉత్సవాలు

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్





**నల్గొండ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా అధికారులతో కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా అధికారులు వారికి వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే స్పందించి పరిష్కరించాలని, అదేవిధంగా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో మండల, గ్రామ స్థాయిలో పనిచేసే వారి సిబ్బందికి ఇదేవిధంగా ఆదేశించాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం 72 దరఖాస్తులు రాగా, ఇందులో రెవెన్యూ శాఖకు 46, తక్కినవి వివిధ శాఖలకు సంబంధించి వచ్చాయి. ఈ సోమవారం ఎప్పటిలాగే వ్యక్తిగత అంశాలు, భూములకు సంబంధించిన విషయాలు, తదితర అంశాలపై ఎక్కువ పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# మాజీ డిఎస్పి నళిని ని కలసిన కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డిఎస్పి ని కలిసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.సోమవారం రుమటాయిడ్ అర్థరైటిస్, చికెన్ గున్యా, టైఫాయిడ్ వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న,మాజీ డిఎస్పి నళిని ఇంటికి జిల్లా కలెక్టర్ వెళ్లి వారి కుటుంబ సభ్యులను, ఆమె యొక్క అనారోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన ఆరోగ్యం గురించి వాకబ్ చేయగా, తాను ఏన్నో రోజుల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉన్నానని తెలిపారు. ప్రభుత్వము సహాయానికి సిద్ధంగా ఉందన్న విషయాన్ని నళినికి వివరించిన కలెక్టర్. అల్లోపతి మందులు పడకపోవడంతో ఆయుర్వేద మందులను వాడటం వల్ల ఉపశమనం ఉందని కలెక్టర్ కు తెలిపారు. ఆరోగ్య పరిస్థితులు బాగుండాలని, ప్రభుత్వం నుండి వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సర్వీస్ ఇష్యులు ఏమి ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామన్న సీఎం సందేశాన్ని నళినికి తెలియజేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

# భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలి

### రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశం

### భూ సేకరణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో




కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

(మొదటి పేజీ తరువాయి)

డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అన్నారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని అన్నారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, జాతీయ రహదారుల సంస్థ ఈ ఈ మురళి ు హాజరయ్యారు.

# ఈనెల 23న బుద్ధవనంలో బతుకమ్మ ఉత్సవాలు

### రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నాం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు కొన్ని శాఖల ద్వారా జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈనెల 23న బుద్ధవనంలో ప్రత్యేకంగా బతుకమ్మ ఉత్సవాలను, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డిసిహెచ్ఎస్, యువజన సర్వీసులు, కార్మిక శాఖ, మెప్మా శాఖలు ఎన్ జి కళాశాల మైదానంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని, 24న వ్యవసాయ, ఉద్యాన, సెరికల్చర్, హ్యాండ్లూమ్స్, పశుసంవర్ధక శాఖలు, 25న మున్సిపల్, ట్రాన్స్కో, ఫిషరీస్, సంక్షేమ శాఖలు ఆధ్వర్యంలో నిర్వహించాలని, 26న డిఆర్డిఏ, డిపిఓ, సిపిఓ, ఆర్టీసీ, మెప్మా ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 27న అటవీ శాఖ, పోలీసు, ఎక్సైజ్, ఫైర్ ఆర్టీవో, మెప్మా శాఖలు నిర్వహించాలని, 28న రెవెన్యూ, దేవాదాయ, సహకార, పౌరసరఫరాల, టీఎన్జీవో, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలన్నారు .29న జిల్లా విద్యాశాఖ, అన్ని ఇంజనీరింగ్ శాఖలు, మెప్మా తో కలిసి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ నెల 30 న బార్ అసోసియేషన్ రోటరీ క్లబ్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు. నల్గొండ ఆర్డిఓ బతుకమ్మ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, మున్సిపల్ కమిషనర్ ఎన్జీ కళాశాల మైదానంలో లైటింగ్, డయాస్, తాగునీరు, ఇతర ఏర్పాటు చేయాలని, పోలీస్ శాఖ తరపున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బుద్ధవనంలో నిర్వహించే బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్, నందికొండ మున్సిపల్ కమిషనర్, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్, పెద్దవూర తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# డెక్కన్ ఫ్యాక్టరీ లో యు పి కార్మికులు పోలీస్ ల పై రాళ్ళ దాడి

### ఫ్యాక్టరీ లో యు పి కు చెందిన కార్మికుడు మృతి....

### నష్టపరిహారం విషయంలో

### మేనేజ్మెంట్ తో గొడవ దిగిన కార్మికులు....

### పరిస్థితి అదుపుచేయబోయిన పోలీసుల పైనా దాడికి దిగిన ఆందోళన కారులు...

### పోలీసులను పరుగులు పెట్టించి కర్రలతో కొట్టిన ఆందోళన కారులు...

### ప్రాణ భయంతో ఘటనా స్థలం నుంచి పరారైన పోలీసులు

**పాలక వీడు, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో డక్కెన్ సిమెంట్ ఫ్యాక్టరీ లోదాదాపుగా 450 మంది యు పి కూలీలు పని చేస్తున్నారు. ఆదివారం రోజున ఫ్యాక్టరీలో పని చేస్తున్న యు పి రాష్ట్రానికి చెందిన ఓ కార్మికుడు వాటర్ ట్యాంక్ కడుగుతూ.. జారీ క్రిందపడి, స్ట్రోక్ రావటంతో చనిపోయాడు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని యాజమాన్య%శీ% తో రాత్రి 9గంటలకు చర్చలు ఫలించక పోవటంతో సోమవారం రోజు ఉదయం వరకు వేచి చూసి చర్చలకు పిలువక పోవటంతో కోపోదృక్తులైనబీహారీ లు డెక్కన్ ఫ్యాక్టరీ ఆఫీస్ పై దాడి చేస్తారనే ముందస్తు ఆలోచనతో ఫ్యాక్టరీ వాళు ్ పోలీస్ లను పిలిపించగా, నష్ట పరిహారం ఇవ్వకుండా పోలీస్ లను పిలిపించి మాపై దాడి చేపిస్తారనే కోపంతో ఫర్నిచర్ ధ్వంసం చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడం తో కోపంలో ఉన్న బీహారీలు రెచ్చిపోయి పోలీస్ ల వాహనాల ధ్వసం చేసి పోలీస్ ల చేతులోని లాటి లను గుంజాకొని వారిని వెంబడించి కొట్టటం జరిగింది. ఈ ప్రమాదంలో హెూమ్ గార్డ్ గోపి కాలుకి గాయం కాగా ఎస్ ఐ కి స్వల్ప గాయాలయ్యాయి. ఫ్యాక్టరీ ఆఫీస్ ధ్వంసం చేశారు. అద్దాలు పగలగొట్టారు. ఆఫీస్ మొత్తాన్ని ధ్వంసం చేశారు.

**పోలీసులపైన దాడి...**

విషయం తెలిసి ఫ్యాక్టరీకి వచ్చిన పోలీసులపైనా తిరగబడ్డారు బీహార్ కూలీలు. ఫ్యాక్టరీ ఆవరణలో అరాచకం చేశారు. పరిస్థితి చక్కదిద్దటానికి ప్రయత్నించిన పోలీసులను తరిమి తరిమి కొట్టారు. ఓ పోలీస్ కానిస్టేబుల్ ను కూలీలు పరిగెత్తించి మరీ కొట్టారు. పోలీస్ జీపుపై రాళ్లు రువ్వారు. ఫ్యాక్టరీ ఆఫీసుపైనా రాళ్లు రువ్వారు. అడ్డొచ్చిన అందర్నీ కొట్టారు. పోలీస్ వాహనాన్ని ధ్వంసం చేయటంతోపాటు.. రాళ్లతో విచక్షణారహితంగా దాడికి దిగారు. హెూంగార్డ్ కు గాయాలు అయ్యాయి. ఈ పరిణామాలతో డక్కెన్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆవరణలో హై టెన్షన్ నెలకొంది. విషయం తెలిసి భారీ సంఖ్యలో పోలీసులు ఫ్యాక్టరీ దగ్గరకు చేరుకున్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. రాళ్లతో దాడి చేసినోళ్లను.. పోలీసులను పరిగెత్తించి కొట్టిన బీహార్ కూలీలపై కేసులు పెట్టారు.ప్రస్తుతం ముగ్గురు పట్టుకున్నారు, మరికొంత మంది దొరకాల్సి ఉన్నది. వారికోసం గలింపు ముమ్మరం చేశారు.



# దసరా ఉత్సవాలకు కోట మైసమ్మ తల్లి ఆలయం ముస్తాబు

**నేటి నుంచి కోట మైసమ్మ తల్లి ఆలయంలో దసరా ఉత్సవాలు**



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీశ్రీశ్రీ లక్ష్మీ కోట మైసమ్మ తల్లి ఆలయంలో నేటి నుంచి 2 వ తారీకు వరకు 11 రోజులపాటు దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. పూజారులచే అమ్మవారికి ప్రతిరోజు అభిషేకం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని పట్టణ ప్రజలందరూ ఇట్టి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. సోమవారం కమిటీ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సట్టు నాగేశ్వరరావు, గంధం రంగయ్య, పైడిమర్రి వెంకటనారాయణ, కుడుముల చిన్న వెంకయ్య, వట్టివెళ్ల రవీందర్ రెడ్డి , ఆవుల రామారావు, వేముల రాముడు, మేళ్లచెరువు కోటేశ్వరరావు, పందిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ అవకతవకలు పై చర్యలు తీసుకోవాలి ..వాడపల్లి నవీన్



నార్కట్ పల్లి, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి ):మండల పరిధిలోనిఎల్లా రెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఆదాయంలో అవుకుతావుకల పై అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకుడు వాడపల్లి నవీను డిమాండ్ చేశారు. సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేడు జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా విద్యార్థి నాయకులు వాడపల్లి నవీన్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ వచ్చే ఆదాయాన్ని పక్కగా దారి పట్టిస్తూ చేయని పనులకు చేసినట్టుగా ఎంపీలు తయారుచేసి ప్రజాధనానికి ఆగిస్తున్న అవినీతి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మా గ్రామస్తులు కోరుతున్నామని ప్రజల సొమ్మును మింగుతున్న అక్రమార్కుడు ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టి రాదని ఆయన అన్నారు. నల్గొండ జిల్లా అధికారి డిపిఓ తక్షణ ఎంక్వయిరీ చేయాలని అధికారులనుఆదేశించినట్టు కూడా తెలిపారు.

# హామీలు వెంటనే అమలు చేయాలి

**ఆలేరు, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)**




:ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో వ్యవసాయం చేస్తూ జీవనోపాధి పొందుతున్న పేదలందరికీ వెంటనే పట్టాలు మంజూరు చేయాలని కోరారు. . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి, పోతు ప్రవీణ్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు, ఏఐటియుసి నాయకులు, సిపిఐ నాయకుడు బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# టిబి రహిత మిర్యాలగూడగా తీర్చిదిద్దేందుకు కృషి

## – జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 22,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడలో గల అన్ని రైస్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులకు టీబీ టెస్టులను చేసి ఆ వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించి సరైన చికిత్సను అందించి మిర్యాలగూడ పట్టణాన్ని టీబి రహిత పట్టణముగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు ముక్త్ భారత్ అభయాన్ జిల్లా కోఆర్డినేటర్ ఊట్కూరు శ్రీనివాస్ తెలిపారు. సోమవారంమిర్యాలగూడ లోని యాదగిరిపల్లి సరిహద్దులో గల పలు రైస్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులకు టీబీ టెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రతిష్టాత్మకంగా తీసుకొని నల్గొండ జిల్లాను టీబీ రహిత జిల్లాగా



మార్చేందుకు సంకల్పించి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారితో మాట్లాడి రూ. 20 లక్షల వ్యయంతో తీసుకున్న హ్యాండ్ టీబి టెస్ట్ పరికరం ద్వారా ప్రతి కార్మికుడికి టిబి టెస్ట్ చేయనున్నట్లు తెలిపారు.ప్రధానంగా మాదకద్రవ్యాలు, మద్యపానం,పొగ త్రాగడం వంటివి నియంత్రణ చేయగలిగితే ఈ వ్యాధిని త్వరితగతిన నివారించవచ్చని తెలిపారు.ఇప్పటివరకు 20 మిల్లులలో పనిచేస్తున్న సుమారు 1500 మందికి ఈ టెస్ట్ చేశామన్నారు.టీబీ వ్యాధి నిర్ధారణ అయితే వారికి ఆరు నుండి 8 నెలల వరకు ఉచిత మందులతో పాటు ఉచిత ఆరోగ్య పర్యవేక్షణఅందిస్తామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకొని చేపడుతున్న ఈ కార్యక్రమానికి అందరూ సహకరించి టిబి వ్యాధిని దూరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగిరెడ్డి తో పాటు ఆలగడప పిహెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు మాస్ వార్నింగ్

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పు

### జిల్లా వైద్యాధికారిడా,మనోహర్

**భువనగిరి,సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని వైద్యాధికారి కార్యాలయంలో,డి ఎం హెచ్ ఓ డాక్టర్,మనోహర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ,యాదాద్రి జిల్లాలో అనేక స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు, జరుగుతున్నాయని,స్కానింగ్ నిర్వహించి ఆడ మగ, తేలుస్తున్నారని అలా చెప్పడం పి,సి పి,ఎన్,డి, టి, యాక్ట్,ప్రకారం,చట్ట విరుద్ధమని అన్నారు. అలా లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. అదే విధంగా కొందరు, ప్రయివేట్



వ్యక్తులు ఏ మాత్రం, అవగాహన లేకుండా ఆసుపత్రులు,నెలకొల్పి బయట డాక్టర్ల చేత ఆపరేషన్లు నిర్వహిస్తున్నారని వారికిసరైన వైద్యం రాక కడుపులో బిడ్డలను చంపుతున్నారనిఇటీవల, భువనగిరిపట్టణంలోని ప్రిన్స్ చిల్డ్రన్స్ మెటర్నిటీ ఆసుపత్రి,గాయత్రి ఆసుపత్రి, మరియు ఇంకా కొన్ని ప్రయివేట్ ఆసుపత్రుల్లో కొన్ని సంఘటన లు జరిగాయని గుర్తు చేసారు. అలాగే ముఖ్యంగా ఏరియా ఆసుపత్రి, చుట్టూ కొంతమంది విచ్చల విడిగా స్కానింగ్ సెంటర్ లు, ఏర్పాటు చేసి వేల రూపాయలు, వసూలు చేస్తున్నారని ఇకముందు ఎవరైనా,ఆసుపత్రుల్లోస్కానింగ్ సెంటర్ లలో ల్యాబ్ లలో అనుమతులు లేకుండ పరీక్షలు, నిర్వహించిన అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమం లో ఉప వైద్య అధికారి డా,శిల్పిని,ప్రోగ్రాం అధికారి డా శారదా డిప్యుటీ డెమో అంజయ్య శివలింగం,తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

**మునుగోడు, సెప్టెంబర్, 22,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని చేనేత కార్మికుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెరుకు సైదులు మాట్లాడుతూ చేనేత రుణమాఫీ గత సంవత్సరం ఆగస్టు 7 వ తేదీన ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించింది. సంవత్సరం గడిచిన ఏ ఒక్క కార్మికునికి రుణ మాఫీ కాలేదు. ప్రభుత్వం వెంటనే కార్మికుల అకౌంట్లలో రుణ మాఫీ డబ్బులు వెంటనే జమచేయాలని కార్మికునికి 18వేలు అనుబంధ కార్మికునికి 6 వేల భరోసా పతకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల, కార్యదర్శి సింగం శివయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మిరియాల అశోక్,మునుగోడు పట్టణ అధ్యక్షుడు చిలుకూరు మధు, కార్యదర్శి కర్నాటి రాజు,పలివెల కార్మిక సంఘం కార్యదర్శి చెరుపల్లి రాము,మాజీ అధ్యక్షులు సింగం గిరి, మరియు సింగం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణలు నమ్మొద్దు

**వలిగొండ సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి ప్రతినిధి)**



ఇటీవల సంగెంలో వలిగొండ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై కొందరు చేసే అసత్యపు ఆరోపణలను ఎవరు నమ్మొద్దని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సంగెం వలిగొండ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్లలో నిర్వాహకులు చేసిన ధాన్యం కుంభకోణంలో వారిపై అధికారులు కేసులు నమోదు చేసి చర్యలు తీసుకున్నారు.ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పని కల్పించుకొని ఆ గ్రామానికి చెందిన రైస్ మిల్లు యజమానిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని, స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అండదండలతో తప్పించుకున్నారని ఆరోపించడం సరైందికాదని అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఎంతటి వారైనా తప్పుచేస్తే పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామని ఉపేక్షించేది లేదని వారు అన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయంలో దుర్గ దేవీ నవరాత్రి ఉత్సవాలు



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రంలోని స్వర్తి కాలేజీ ఆవరణలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కాళీమాత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం మించిన ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నిర్మాణం చేసిన అశోక్ స్వామి, అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లినరసింహాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం 150 మంది భవానీలు మాలధారణ చేశారు. భక్తులకు బాలత్రిపుర సుందరి అవతారంలో శ్రీ సూక్తం పారాయణం అష్టోత్తరం శతనామావళి పూజ మహా నైవేద్యం సమర్పించారు. అంతకుముందు గణపతి పూజ. పుణ్యా వచనం. నవగ్రహ పూజ. ప్రధాన కలశం పూజ.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురిజా రామచంద్రు,గురిజ రాములుగురుజ క్రాంతి, నడింపల్లి శ్రవణ్ కుమార్,అలుదాసు శివ,గుర్రం రవి, గుండెజాయివాజీ,మేడి మహేష్,నార్కెట్ పల్లి. ఎడవల్లి. తిరుమలగిరి. జివిగూడెం. ఎల్లారెడ్డిగూడెం. గ్రామాల భక్తులు మాలదారులు ధరించారు.మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుక్కల బెడద నివరించాలని గ్రామస్తుల వినతి

**ఆలేరు, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**



తమ గ్రామంలో కుక్కల బెడద నివారించాలని ఆలేరు మండలం గొల్లగూడెం గ్రామస్తులు గ్రామ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పానుగంటి ప్రత్యూషకి గ్రామస్తులు వినతిపత్రం అందజేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతూ దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నాయని, ఇప్పటికే పలువురిపై దాడి చేసి గాయపరిచాయని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకొని కుక్కల బెడదను అరికట్టాలని గ్రామస్తులు కోరారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బీజని ఐలయ్య, మైల లక్ష్మయ్య, భీమగాని నరసింహులు, నల్లమాస కృష్ణ, కొండ చంద్రారెడ్డి, గంగదారి సుధీర్ కుమార్, నల్లమాస రమేష్, గ్యార సురేష్, చింతకాయల నాగేష్, బీజని సురేష్, దంతూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్యాటరింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి.

**క్యాటరింగ్అసోసియేషన్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్**

**మునుగోడు, సెప్టెంబర్,22,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండలం కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరైన సమయంలో క్యాటరింగ్ సేవలు అందిస్తున్నామని. క్యాటరింగ్ బిల్లులు మాత్రం ఆరు నెలలుగా చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందుల గురి చేస్తుందని క్యాటరింగ్ అసోసియేషన్ నల్గొండ జిల్లా



ఉపాధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్ సోమవారంవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024 2025 విద్యా సంవత్సరం సంబంధించిన అప్పటి రేట్లకు అనుగుణంగా టెండర్లు దక్కించుకున్నారు. గత ఆగస్టు నెలలో కామన్ టైం టేబుల్ తీసుకొచ్చి విద్యార్థులకు ఉదయం ఏడు గంటలకే టిఫిన్ అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదేశాల మేరకు అనుగుణంగా క్యాటరింగ్ వాళ్లందరం తెల్లవారుజామున మూడు గంటలకే ఎంతో కష్టపడి విద్యార్థులకు ఉదయం 7 గంటలకే టిఫిన్ అందిస్తున్నాం. క్యాటరింగ్ వాళ్లకు మాత్రం అదనపు చార్జీలు పెంచకపోవడంతో నానా అవస్థలకు గురి అవుతున్నామని ఇది ఇలాగే కొనసాగి సాగుతేమాకుఆత్మహత్యలు తప్పవని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా క్యాటరింగ్ వాళ్లంతా బంద్ చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు

# పివైఎల్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

**ఆలేరు, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**



కోదాడ పట్టణంలో ఈనెల 25, 26న జరగనున్న ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్) రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని యువతకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మరుజోడు సిద్దేశ్వర్ పిలుపునిచ్చారు.సోమవారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలోని సిపిఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. వైద్యరంగంలో సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల నిరుద్యోగులు మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని, ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకొని ఉపాధి అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల పాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతులకు ప్రముఖ వ్యక్తులు హాజరయ్యే కార్యక్రమానికి యువతీ యువకులు అధిక సంఖ్యలో తరగతులకు హాజరై విజయవంతం చేయాలని సిద్దేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్దులు, శికిలం వెంకటేష్, సహాయ కార్యదర్శి వడ్లకొండ నాగరాజు, జిల్లా నాయకులు చీరబోయిన బాలకృష్ణ, కుందే బీరయ్య, పాల్గొన్నారు.

# కొలనుపాక కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**ఆలేరు, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఆలేరు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, కో-కన్వీనర్ కోరుటూరు ఉపేందర్, జివికపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తేరాల బాల శంకర్, ఉపాధ్యక్షుడిగా తేరాల సోములు, ప్రధాన కార్యదర్శిగా తేరాల శంకర్, కోశాధికారిగా తేరాల సిద్దులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మన కుమ్మరి సంఘం కేవలం ఒక సంస్థ కాదు, ఇది మన గౌరవం, మన ఐక్యత, మన భవిష్యత్తు. పూర్వీకులు మట్టి చక్రం మీద చెమటోడ్చి కుటుంబాలను నిలబెట్టారు. వారి వృత్తి మన సంస్కృతికి ప్రతీక. కాలం మారినా మన ఐక్యత మాత్రం ఎప్పటికీ మారకూడదు. సంఘం బలపడాలంటే అందరం కలసి నడవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గంగాధరి సత్తయ్య, గంగాధరి పరమేశ్వర్,




గంగాధరి శ్రావణ్ కుమార్, గంగాధరి శ్రీనివాస్, గంగాధరి పరమేష్, గ్రామ కులస్తులు కొడెపాక నాగరాజ్, తేరాల సంతోష్, తావిటి పాండరి, తేరాల ఇస్తారి, తేరాల మల్లేష్, తేరాల రమేష్, తేరాల సురేష్, తేరాల సాయికిరణ్, ఉప్పునూతల రాజు, తేరాల నరసయ్య, తేరాల సత్తయ్య, తేరాల వీరయ్య, మల్లయ పాల్గొన్నారు.

# జయ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలను అలంకరించారు.సంప్రదాయ దుస్తులను ధరించిన చిన్నారులు తమ తోటి మిత్రులతో కలిసి బతుకమ్మ పాటలను పాడుతూ నృత్యం చేశారు.వేడుకల అనంతరం బతుకమ్మలను పాఠశాల సమీపంలోని సద్దుల చెరువులో వదిలారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు.బతుకమ్మ పండుగ గొప్పతనం,ప్రాధాన్యత విద్యార్థులకు తెలిసేలా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి,జెల్లా పద్మ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# శారాజిపేటలో కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

ఆలేరు, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి): ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో సోమవారం కుమ్మర సోమవారంసంఘం గ్రామ కమిటీ



ఎన్నికలు రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాజ్గిరి దయానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు ఒరుగంటి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడుగా నడికుడి రామ్ సత్తయ్య, అధ్యక్షుడిగా శనిగరం రవీందర్, ఉపాధ్యక్షుడిగా నడికుడి వెంకటేష్, ప్రధాన బాబు ఎన్నికయ్యారు.

## నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా సాయి నియామకం.

నాగారం సెప్టెంబర్ 22

ప్రజా జ్యోతి.



తుంగతుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా నాగారం మండల కేంద్రానికి చెందిన కొలిపాక సాయి కుమార్ ను నియమిస్తూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలు అభివృద్ధి పనులను సామాజిక మధ్యమాల ద్వారా ప్రజలలోకి చెరవేయాలని సూచించారు.రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.నూతనంగా నియమకమైన నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ను శాలువాతో సన్మానించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



వేములపల్లి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి

సోమవారం మండల కేంద్రంలోని మొల్క పట్నం గ్రామానికి చెందిన నల్లగంతుల శివ (వయసు25 “సం”)అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న మన ప్రియతమ నాయకులు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి- (%దీూ=%) గారు మృతదేహాని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగినది. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నేనున్నానని అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యాన్ని కల్పించడం జరిగినది . ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య , మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పేరెల్లి నగేష్, సీనియర్ మండల నాయకులు భారీ పాండురంగం, మాజీ వార్డ్ నెంబర్ రాచూరీ వెంకన్న, కొమ్మనబోయిన ఆంజనేయులు మంగమ్మ, %ఱ% సైదులు, పి మహేష్, వి దుర్గాప్రసాద్, బి బన్నీ, బి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి



మిర్యాలగూడ,సెప్టెంబర్ 22,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణం లోని శాంతినగర్ కాలనీలో నివాసం ఉంటున్న పోలీసు హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ నజీరుద్దీన్ సోమవారం తెల్లవారు జామున గుండె పోటుకు గురై మృతి చెందాడు. సూర్యాపేట జిల్లా భీమవరం గ్రామానికి చెందిన నజీరుద్దీన్ 1995లో కానిస్టేబుల్ ఉద్యోగంలో చేరి మిర్యాలగూడలో నివాసం ఉంటున్నాడు. మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. నజీరోద్దీన్ కి కుమారుడు, కుమార్తె సంతానం కాగా అమెరికా లో ఉన్న కొడుకు వచ్చిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు, అప్పటివరకు మృతదేహాన్ని కామినేని ఆసుపత్రిలో ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను సన్మానించిన మేధావులు ప్రముఖులు

## రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాడంటూ ప్రశంసలు



మిర్యాలగూడ, సెప్టెంబర్ 22,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ని సోమవారం పలువురు మేధావులు, సామాజిక కార్యకర్తలు,వృత్తి నిపుణులు క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం రెండు కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయడం శుభ పరిణామం అని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ తీసుకుంటున్న ప్రాధాన్యత చర్యలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. సామాజిక సేవతో నియోజకవర్గంలో ఎంతో పేరు సంపాదించుకున్న బిఎల్ఆర్ విద్య వైద్యం ఉపాధి మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమన్నారు. అనారోగ్యంతో మహిళా రైతు చనిపోతే 2 లక్షలు ఇచ్చి ఆదుకున్న వితరణ శీలి బి ఎల్ ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ దాసరి శశాంకర్, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకురాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ యువరాణి, చార్టెడ్ అకౌంటెంట్ రఫీ, సాఫ్ట్వేర్ ఉద్యోగి దయామణి, సామాజిక సంస్కర్తలు వహీద్, జ్యోతి, గుత్తా జ్యోత్స్న, కృష్ణచంద్, గ్రేస్, దాసరి భీమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ దాసరి శశాంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్,టి.పి.టి.ఎల్.ఎఫ్. రాష్ట్ర నాయకురాలు యువరాణి, చార్టెడ్ అకౌంటెంట్ రఫీ, సాఫ్ట్వేర్ ఉద్యోగి దయామణి, సామాజిక సంస్కర్తలు వహీద్, జ్యోతి, గుత్తా జ్యోష్ణ, కృష్ణచంద్, గ్రేస్ అలాగే బి.ఎల్.ఆర్ బ్రదర్ దాసరి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ముఖ్యంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ నిధికి 2 కోట్లు సి . ఎం రిలీఫ్ ఫండ్ కి ఇవ్వడం రైతాంగానికి పెద్ద ఊరట కలిగించే నిర్ణయం. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన తీసుకుంటున్న ప్రాధాన్యతా చర్యలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.సామాజిక సేవలో ముందున్న నాయకులు బి.ఎల్.ఆర్ అని విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్ గారు చూపుతున్న కృషి స్ఫూర్తిదాయకం. ప్రజలకు ఎప్పుడూ అండగా నిలుస్తూ, సమస్యలు పరిష్కరించడంలో ముందుండే నాయకుడిగా ఆయన పేరుపొందారని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతు బలంగా ఉంటేనే సమాజం బలంగా ఉంటుంది. రైతాంగం అభివృద్ధి కోసం, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ప్రజలే నా బలం, వారి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారిని సన్మానిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

### - నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం



నార్కట్ పల్లి, సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి ):

మండల పరిధిలోని చెరువుగట్టు మరియు ఆవాస గ్రామం గుమ్మాళ్ళ బాయికి చెందిన వనం భిక్షం,ఆమనగంటి కౌసల్య,ఆమనగంటి శివాన్స్ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం రోజు నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేముల వీరేశం చేతుల మీదుగా లబ్ధిదారులకు అంద చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆపదలో ఉన్న వారికి సీఎంసహాయం నిధి పేదలకు ఆపన్న హస్తం లాంటిదని అన్నారు.ఈ కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య,పిఏసియస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి,ఆమనగంటి జెలేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు మిట్ట వెంకట్ రెడ్డి,ఆమనగంటి పిచ్చిరెడ్డి,ఆమనగంటి సతీష్ రెడ్డి,వనం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న పేదలకు అండగా సీఎం సహాయనిధి





నిడమానూరు, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి)ః ఆపదలో ఉన్న పేదలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి నిజమైన వరమని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. ఆయన సోమవారం నిడమనూరు మండల పరిధిలోని లబ్ధిదారుల కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.స్థానిక శాసనసభ్యులు కుందురు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసి 12 మంది లబ్ధిదారులకు రూ.4,10,000 లు సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అంకతి సత్యం మాట్లాడుతు ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడం ప్రభుత్వ ధర్మం సీఎం సహాయనిధి పేదలకు పెద్ద బలమవుతుంది.ఎవరి ఇబ్బంది అయినా ప్రభుత్వం పక్కనే ఉందన్న నమ్మకాన్ని ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి సహాయ పడుతుందని అన్నారు.కార్యక్రమంలో ,పోలె రవి, చర్క శ్రీను, మోసాల శ్రీను, చంద్ర శేఖర్,జానీపాషా, కృష్ణయ్య,మెరుగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలలో ఇబ్బందులు తొలగించేందుకు డీ-వాటరింగ్ పరికరాలు సిద్ధం...!

**- కమిషనర్ జి. శ్రీనివాస్**

**నీట మునిగిన లోతట్టు ప్రాంతాల పరిశీలన**

**యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు**

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 22,( ప్రజాజ్యోతి ):**





భారీ వర్షాలతో మిర్యాలగూడ పట్టణంలో నీట మునిగిన లోతట్టు ప్రాంతాలైన పలు వార్డులను సోమవారం మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో 11, 18 వార్డులలో లోతట్టు ప్రాంతాలలో భారీగా నీరు నిలిచిపోవడంతో సమస్య తలెత్తి ప్రజలు అసౌకర్యానికి గురైయ్యారు. సమాచారం అందుకున్న కమిషనర్ అవార్డులు పరిశీలించి, కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నిలిచిన నీటిని తొలగించి సాధారణ పరిస్థితి కల్పించేలా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న మురుగు కాలువలు, అండర్ డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్ లోని అవరోధాలను తొలగించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలంటే శానిటేషన్ బృందాలకు ఆదేశాలు జారీ చేశారు. నీరు నిలువ ఉండటం వలన ప్రభావిత కాలనీలలో వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలను భాగంగా ఆయా ప్రాంతాలలో డిస్ఫెక్షన్, బ్లీచింగ్ పనులు చేయాలని మున్సిపల్ ఆరోగ్య, పారిశుద్ధ్య విభాగాల సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుత వర్షాకాలంలో ఇలాంటి నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా మునిసిపాలిటీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. అవసరమైతే డి -వాటరింగ్ యంత్రాలు వినియోగించడానికి ప్రణాళిక సిద్ధం చేసి ఉంచామన్నారు. పట్టణంలో పరిషత్ ప్రభావిత ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎన్. రమణ, రవితేజ, మున్సిపల్ ఏఈ పి.నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రేగట్టే శోభా మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి ):**

బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు రేగట్టే శోభా మల్లికార్జున్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాల్గొన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే గౌరవనీయురాలు శోభా గారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని అందరూ ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్లరమణ బాలకృష్ణ,నార్కట్పల్లి మాజీ ఎంపిటిసి ముత్తయ్య,మండల నాయకులు దాసోజు కోటి,మధుసూదన్ రెడ్డి,మధు, బిఆర్ ఎస్ మండల నాయకులు సత్తిరెడ్డి, ప్రజ్ఞాపురం రామకృష్ణ, చిట్యాలరవిచంద్ర, నాగరాజు,చీర రమేష్ ,దాసోజు హరి శంకర్ ,రామలింగయ్య,దయ్యాల శంకర్, కోడూరు శివ, బి ఆర్ ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దుర్గమ్మ దర్శనం

**నాంపల్లి, సెప్టెంబర్,22(ప్రజాజ్యోతి)**



శరన్నవరాత్రుల విజయదశమి ఉత్సవాలలో భాగంగా సోమవారం నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో, మార్కండేయ స్వామి ఆలయ సమీపంలో ప్రతిష్టించిన దుర్గమ్మ తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు కనకదుర్గమ్మ దేవి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. బాలత్రిపుర సుందరి అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు ,ప్రజలు ఉపవాస దీక్షలు, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తొలి దర్శనం చేసుకున్నారు. అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. అలాగే అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

# మాజీ జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి పరామర్శ

**చౌటుప్పల్, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామానికి చెందిన చీరిక అంజిరెడ్డి అనారోగ్యం తో మరణించగా సోమవారం దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,సామిడి రాఘవరెడ్డి, పబ్బు రాజు గౌడ్ లు అంజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి



నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు, మాజీ సర్పంచులు బాతరాజు సత్యం, చీరిక సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ దూడల బిక్షం గౌడ్, ఎడ్ల మహేందర్ రెడ్డి, కళ్లెం అంజిరెడ్డి,భీమిడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దేవిశరన్నవరాత్రులు ప్రారంభం

**బాలా త్రిపుర సుందరి దేవిగా దుర్గామాత**

**మల్లేపల్లి, సెప్టెంబర్ 22,(పజాజ్యోతి)**

కొండమల్లేపల్లి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.కొండమల్లేపల్లి మండల కేంద్రం దుర్గానగర్ కాలనీ శ్రీ ఆంజనేయ స్వామి దుర్గామాత దేవాలయంలో అంగరంగ వైభవంగా దుర్గామాతను మండపంలో కొలువు తీర్చగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు ఘంటసాల శివప్రసాద్ శర్మ, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్ కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని, అందరి అందరిని చల్లగా చూడాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని కోరారు.తొమ్మిది రోజుల పాటు మండపంలో ప్రత్యేక పూజలు ప్రతిరోజు ఒక్కో అవతారంలో మాత దర్శనం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్ భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుల కోడిదల వెంకటయ్య, కుమ్మరి శాలివాహన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తోటపల్లి కిరణ్, నారాయణరెడ్డి,వస్కులశ్రీను, తోటపల్లి కృష్ణ,భూతరాజు సత్తయ్య స్వామి,తోటపల్లి శ్రీనివాస్,భూతరాజు ఆంజనేయులు,వస్కులవెంకటేష్, భూతరాజు సైదులు, ముషిని సంధ్య, గండూరి జయమ్మ, చంద్రకళ,లక్ష్మమ్మ, విజయ,భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



# తురక కాశ కులాలకు న్యాయం జరిగేలా చూడండి

**సంస్థాన్ నారాయణపురం,**



సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి) : అత్యంత బీదరికంతో జీవనం సాగిస్తున్న తురక కాశ కులాలను ఆదుకోవాలని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అది మంత్రి కేటీఆర్ ను తురక కాశ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్ కోరారు. సోమవారం హైదరాబాదులో కేటీఆర్ ను తురక కాశ కుల సంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తురక కాశ కుల సంగం సభ్యులు కడు బీదరికంతో రాళ్లు కొడుతూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా తమ కుల సంఘ సభ్యుల జీవితాలు మారడం లేదన్నారు. అసెంబ్లీలో తమ సమస్యలపై పోరాడాలని తమకు సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మౌలానా పాల్గొన్నారు.

# వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

## – శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు



**చౌటుప్పల్, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి )**

: చౌటుప్పల్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మొదటి రోజు సోమవారం దుర్గాదేవికి భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానంగా చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో మొదటిరోజు దుర్గామాత విగ్రహ దాతలు, మాజీ పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు – సంధ్య దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, సభ్యులు గుర్రం వెంకటేష్, వర్గాల వెన్నెల రవి, తూర్పాటి నరసింహ, మాజీ దేవాలయ ధర్మకర్త ఉప్పల కృష్ణ దంపతులు, ఉప్పల కేదార్నాథ్ దీపిక దంపతులు, బత్తుల విప్లవ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, బొడిగే బాలకృష్ణ, గుజ్జుల రవీందర్ రెడ్డి, చింతల తిరుమలరెడ్డి, బొంగు జంగయ్య, ఉడుగు శ్రీనివాస్, బాల్యం వెంకటాచలం, ఆవుల యేసు, పోలోజు శ్రీలత, సింగిరెడ్డి రజిత, దేవాలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మ, రోహిత్ మిశ్రా తదితర భక్తులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే సమాజం మార్పు

## అమరుల ఆశయాలను సాధించాలి

## కన్నెకంటి సంస్మరణ సభలో జూలకంటి



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 22,( ప్రజాజ్యోతి ):**

పోరాటాలతోనే సమాజం మార్పు జరుగుతుందని, ఆ పోరాటాలు సాగించే కమ్యూనిస్టు పార్టీలకే భవిష్యత్తు ఉందని, ఆ పార్టీలో సమాజానికి ప్రత్యామ్యామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని యాదిగిరి పల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కన్నెకంటి రంగయ్య సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా రంగయ్య చిత్రపటానికి పూలమాలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగయ్య చేసిన పోరాటాలు త్యాగాలను నేటి కార్యకర్తలు గుర్తుచేసుకొని భవిష్యత్తు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. పేదరికంలో పుట్టినప్పటికీ చిన్నాటి నుండి చనిపోయేంతవరకు ఎర్రజెండా నీడలో అనేక ఉద్యమాలు పోరాటాలు సాగించారని గుర్తు చేశారు. ఆదర్శమైన కమ్యూనిస్టుగా రంగయ్య నిలిచారని చెప్పారు. గ్రామ పంచాయతీ తొలి సర్పంచిగా, మండల తొలి ఎంపీపీ గా అనేక సేవలు అందించారన్నారు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, మండల కార్యదర్శి రవి నాయక్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి జిల్లా నాయకులు చౌగాని సీతారాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, రేమిడాల పరుశురాములు,వినోద్ నాయక్, వాడపల్లి రమేష్ నాయకులు గోవర్ధనా, అరుణ, మండల కమిటీ సభ్యులు కన్నెగంటి రామకృష్ణ,శాఖ కార్యదర్శి వస్కుల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి గా మంద రాజు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 22,(ప్రజాజ్యోతి):**

భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన పెయింటింగ్ కార్మికుడు మంద రాజు ఎన్నికయ్యారు. ఆయన నియమకం పట్ల హర్షిస్తూ సోమవారం బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కార్మికుల అడ్డా వద్ద మంద రాజుకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. సంఘం బలోపేతంకు పాటుపడాలని సూచించారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కార్మికులకు సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లా కమిటీ సభ్యురాలుగా మండలంలోని గూడూరుకు చెందిన దిరావత్ శ్రీదేవి లను ఎన్నుకున్నారు. మూడు సంవత్సరాల పాటు సంఘంలో సేవను అందించిన బి ఎం నాయుడుకు మెమెంటో తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచి కేశవులు, పాశం గోవర్ధన్ రెడ్డి, బుజ్జి, బాబు, గౌస్, నజీర్, ప్రసాద్, ఎస్పీ నాయక్, క్రాంతి, నాగరాజు, సురేందర్, సోములు, పల్లె వెంకన్న, బాబు, మంగమ్మ రమేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత ఆలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక పూజలు





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 22,( ప్రజాజ్యోతి ):**

దసరా దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని యాద్గిరి పల్లి దుర్గామాత ఆలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని మొదటి రోజు బాలా త్రిపుర సుందరిగా అలంకరించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకుడు బంటు వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# నేడే ఉచిత ఆరోగ్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

## – ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. శ్రీవాణి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (ప్రభుత్వ ఆసుపత్రి) స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున ప్రత్యేక వైద్య నిపుణులతో స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది కావున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్. శ్రీవాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులో స్త్రీల, పిల్లలు, కంటి వైద్య స్పెషలిస్ట్, జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్, అందుబాటులో ఉంటారు. ఉచిత ఆరోగ్య పరీక్షలు మరియు మందులు ఇస్తారు. కావున మండల ప్రజలు, అలాగే సంబంధిత ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. సమయం ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 2 గంటల వరకు ఉంటుందని చెప్పారు. ఆసుపత్రికి వచ్చే రోగులు ఆధార్ కార్డు వెంట తీసుకొని రావలని కోరారు.



# తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి కి సూర్యాపేటలో ఘన స్వాగతం

## బీసీలు ఏకమైనారని తెలిసి పార్టీని ప్రకటించకుండా అడ్డుకున్నారు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):**

రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శిగా వట్టే జానయ్య యాదవ్ ను ప్రకటించిన తర్వాత మొదటిసారిగా తన సొంత నియోజకవర్గమైన సూర్యాపేట జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా బీసీ,ఎస్టీ,మైనార్టీ కులాల బహుజనులు పెద్ద ఎత్తున సోమవారం ఘన స్వాగతం పలికారు.హైదరాబాదు నుంచి నేరుగా గాంధీనగర్ లో ఉన్నటువంటి పెద్దమ్మ తల్లి గుడికి వెళ్లి అక్కడ పూజలు నిర్వహించుకుని ఎన్టీఆర్ పార్కు నుండి కొత్త బస్టాండ్ వద్దకు పెద్ద ఎత్తున బోనాలు డబ్బులతో ర్యాలీ నిర్వహించి కొత్త బస్టాండ్ వద్ద ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సగానికి పైగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు గత 70 సంవత్సరాలుగా వెనకబడితే ప్రత్యేక తెలంగాణలో బతుకులు బాగుపడతాయనీ ఎంతోమంది ఆత్మబలి దానాలు చేసుకొని ప్రత్యేక తెలంగాణ సాధించి దొర చేతికి అప్పగిస్తే ధనిక రాష్ట్రాన్ని దరిద్ర రాష్ట్రంగా మార్చిండు బీసీలకు ప్రత్యేక పార్టీ వస్తేనే బతుకులు బాగుపడతాయని ప్రశ్నించే తీన్మార్ మల్లన్న పై వందల కేసులు పెట్టినా భయపడకుండా నేడు తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించాని అన్నారు.మనమంతా ఆలోచన చేయాలని కోరారు.95% ఉన్న బీసీలు వేస్తున్నది మన ఓట్లు అనేది ఆలోచించాలి.ఓట్లు మనవి సీట్లు వారివి వాళ్లను ప్రశ్నిస్తే హత్యలు కేసులు పెట్టి ప్రాంతాల్లో లేకుండా చేస్తారు బీసీలు ఏకమైనారని తెలిసి పార్టీ ప్రకటించుకుని లేకుండా హైదరాబాదులో ఫ్లెక్సీలు చించి హొటల్ తాజ్ కృష్ణ యాజమాన్యం బెదిరించారని అన్నారు.నాలుగు శాతం ఉన్న వీళ్లు పాలన చేస్తే మన బతుకులు ఎలా ఉన్నాయో ఆలోచించాలి.తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఏకమవుతున్నామని కుట్రలు నాడు అక్షర జ్ఞానం లేదు నేడు అందరి చేతుల్లో ఆండ్రాయిడ్ ఫోన్లో ఉన్నాయి మెజార్టీ ఓట్లు మనవి మన ఓట్లు మనం వేసుకుంటే రాజ్యాధికారం రాధా



సూర్యాపేటలో ర్యాలీ అనగానే 33 యాక్ట్ తెచ్చి ఇబ్బందులు పెట్టే పరిస్థితి చోటామోటా నాయకులు ప్రయత్నాలు చేశారు.మన బతుకులు ఎటు పోతున్నాయో ఆలోచించాలి కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో 42% రిజర్వేషన్లు కాంట్రాక్టులు బీసీలకు అసెంబ్లీ స్థానాలు ఇస్తామని మోసం చేసినందుకు తగిన బుద్ధి చెప్పాలి రాష్ట్రంలో జిల్లాలో గత 10 ఏళ్లు దోచుకున్నారని విమర్శించారు.అగ్రవర్ణాల కుట్రలు ఇక సాగనీయం
వార్డు మెంబర్లుగా గెలవ లేని వాళ్ళు ఎగిరేగిరే పడుతూరు క్లబ్బులు పబ్బులు అన్ని వారివే ఏమి లేని ఆయనకు ప్రోటోకాల్ అధికారులు ఆలోచించాలి ఇవే చివరి ఎన్నికలు అధికారిక నివాసాలు అన్ని మన మీరంతా బీసీ అభ్యర్థులకు ఓట్లు వేస్తామని మాట ఇవ్వాలి రాష్ట్ర బడ్జెట్ మూడున్నర లక్షల కోట్లు అయితే బీసీలకు లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా 20వేల కోట్లు కూడా ఖర్చు చేయడం లేదు ప్రస్తుతం ఉన్న పార్టీలన్నీ అగ్రవర్ణాల చేతుల్లో ఉన్నాయని గొంతెత్తిన అనేకమంది వీరులను పొట్టన పెట్టుకున్నాయి రాష్ట్రంలో మెజార్టీ ప్రజల పక్షాన టిఆర్పి పోరాడుతుంది ఇది మన పార్టీ మన అందరి పార్టీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ పి నాయకులు మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్,కుంభం నాగరాజు,పిల్లలమర్రి మాజీ సర్పంచ్ లింగస్వామి గౌడ్,కుంభ వెంకన్న,వల్లాల సైదులు, సుంకరబోయిన రాజు,బై కాని శ్రీశైలం,చాంద్ పాషా,వట్టే రేణుక, ఆవుల అంజయ్య యాదవ్,మీర్ అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది



**గుండాల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ):**

గుండాల మండలంలోని వడ్డెర కాలనీ అంగన్వాడి కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ షెమీం బి హాజరై మాట్లాడుతూ పోషణ మాసంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య యొక్క ఆవశ్యకతపై తల్లులకు అవగాహన కల్పిస్తూ మూడు నుండి ఐదు సంవత్సరంల లోపు వయసు గల పిల్లల యొక్క అభివృద్ధి 85% వరకు ఈవయసులోనే అభివృద్ధి చెందుతుందని ఈవయసు అత్యంత కీలకమైన దశ అంటూ ఈదశలో బిడ్డలకు అన్ని రకాల పునాది వేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు శారీరక మానసిక సాంఘిక సృజనాత్మకత శాస్త్రీయ పరిజ్ఞానాలపై పిల్లలకు అభివృద్ధి చేసే దిశగా అంగన్వాడి పాఠశాలలు పనిచేస్తున్నాయి అన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలను నిర్లక్ష్యం చేయకుండా అంగన్వాడీ పాఠశాలకు పంపి తమ పిల్లలలో సమగ్ర అభివృద్ధి జరిగేలా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కె సునీత విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుడు గుండు శివయ్య ఆశయాలను కొనసాగిస్తాం

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి) : సిపిఎం సీనియర్ నాయకుడు గుండు శివయ్య ఆశయాలను సాధిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల సిపిఎం నాయకుడు గుండు శివయ్య సోమవారం అనారోగ్యంతో మరణించారు. ఆయన మృతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ తో పాటు పలువురు సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ మండలంలో సిపిఎం పార్టీని పటిష్టం చేయడంలో, పేదల కోసం జరిగిన పోరాటంలో శివయ్య ముందు ఉండి పోరాడారన్నారు. గీతా కార్మికుల సంక్షేమం కోసం కోసం అనేక పోరాటాలు చేశాడన్నారు. అల్లం దేవి చెరువు గ్రామంలో పేదలకు ఇండ్ల పట్టాలు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించాడు అన్నారు. గుండు శివయ్య నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడని ఆయన ఆశయాలను సిపిఎం పార్టీ ముందుకు తీసుకు వెళ్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి. శ్రీనివాసాచారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, సిఐటియు నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, ఎండి పాషా, దోనూరు నర్సిరెడ్డి, నాయకులు దొంతగోని పెద్దలు, సుర్కంటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, చింతకాయల నరసింహ, పిట్ట రాములు, ఐతరాజు గాలయ్య, శివశట్టి లాలయ్య, దోనూరు నిర్మల, బద్దం సునీత మహేందర్ రెడ్డి, గంగదేవి బిక్షపతి, గుండు లింగస్వామి, జెనిగల పద్మ, సురవి ఆంజనేయులు, జనార్దన్ రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.



# ఏథర్ ఎలక్ట్రిక్ షోరూమ్ ప్రారంభం

### ఆధునిక డిజైన్‌లో టచ్ స్క్రీన్ ఫీచర్లు, కొత్త రంగులతో

### తాజా ఎలక్ట్రిక్ వాహన మోడల్స్ అన్నీ ఉన్నాయి

### ఏదైనా పాత వాహనాన్ని ఏథర్ వాహనంతో ఎక్స్ఛేంజ్ చేసుకునే సౌలభ్యం ఉన్నది

**నల్గొండ, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్లో గల పాల కేంద్రం ఎదురుగా విద్యుత్ కాలనీ, వద్ద నూతన ఏథర్ ఎలక్ట్రిక్ షోరూమ్‌ను ఏథర్ ఎనర్జీ లిమిటెడ్ జోనల్ హెడ్ మురళీ కృష్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మా వెహికల్స్ ఈ ప్రాంతానికి తీసుకురావడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈ షోరూమ్‌లో కంపెనీ తాజా ఎలక్ట్రిక్ వాహన మోడల్స్ అన్నీ ఉన్నాయన్నారు. ఇందులో ఇటీవల విడుదలైన జెన్-5 450 సిరీస్, ఫ్యామిలీ స్కూటర్ రిజ్టా మోడల్స్ కూడా ఉన్నాయని చెప్పారు. ఆధునిక డిజైన్‌లో టచ్ స్క్రీన్ ఫీచర్లు, కొత్త రంగులు, మెరుగైన రేంజ్ వంటి అప్‌గ్రేడ్ ఆప్షన్లు కస్టమర్లకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఓపెనింగ్ సందర్భంగా రూ.18,500/- వరకూ పండుగ ఆఫర్లు, ప్రత్యేక రాయితీలు కలవన్నారు. ఈ కొత్త రిటైల్ షోరూమ్ ప్రారంభం ద్వారా ఏథర్ ఎనర్జీ తెలంగాణలోని నల్గొండ జిల్లా వరకు తన వ్యాపార విస్తరణలో ఒక కీలకమైన మైలురాయిని చేరుకుందని అన్నారు. ఈ సందర్భంగా వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సేల్స్ మేనేజింగ్ డైరెక్టర్ తేజ పవన్ కుమార్ మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్‌లో మాకు ఒక ఏథర్ షోరూమ్ ఉందన్నారు. మా పని తీరు నచ్చి నల్గొండలో మరో



అవకాశం ఇచ్చారన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలలో ఏథర్ అత్యంత ప్రాధాన్యత కలిగిన వాహనం అన్నారు. నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. నల్గొండ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు బాగా అమ్ముడవుతున్నాయని చెప్పారు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. ఈ వాహనాలు కస్టమర్లను పెట్రోల్ ఖర్చుల నుంచి విముక్తి కల్పిస్తాయన్నారు. స్టైలిష్‌గా కూడా ఉంటాయన్నారు. నల్గొండలో కూడా సమానమైన మార్కెట్ షేర్ సాధించడమే లక్ష్యమన్నారు. దసరా సీజన్లో కస్టమర్ల కోసం ఆకర్షణీయమైన ఆఫర్లు కలవన్నారు. మా ప్రత్యేకత ఏమిటంటే, ఏదైనా పాత వాహనాన్ని ఏథర్ వాహనంతో ఎక్స్ఛేంజ్ చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. ఫైనాన్స్ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నామని తెలిపారు. తక్కువ డౌన్ పేమెంట్, తక్కువ వడ్డీ రేట్లు కలవన్నారు. కస్టమర్ల సౌలభ్యం కోసం నల్గొండలో కొన్ని చార్జింగ్ స్టేషన్లు కూడా ప్రారంభించబడ్డాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏథర్ ఎనర్జీ రీజినల్ మేనేజర్ కెవిన్ హెన్రీ, నెట్‌వర్క్ మేనేజర్ శామంత్, వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.



# డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ దాడి ఘటన పరిశీలించిన జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్

- దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం.
- ఇతర రాష్ట్రాల నుంచి పనికి కోసం వచ్చే వారి వివరాలు నమోదు చేస్తున్నాం.
- అనుమానుతుల తనిఖీ చేస్తున్నాం.
- జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క పరిశ్రమకు భద్రత కల్పిస్తున్నాం.
- కార్మికులకు సమస్యలు ఉంటే లేబర్ చట్టాలు పరిశ్రమల చట్టాల ప్రకారం సమరస్యంగా పరిష్కరించుకోవాలి.

**పాలక వీడు, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**

పాలకవీడు మండలం డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు కార్మికులు పోలీసులపై చేసిన దాడి సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ నరసింహా ఐపిఎస్ డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద పరిస్థితిని పరిశీలించారు. దాడిలో ధ్వంసమైన వాహనాలు, ఫ్యాక్టరీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను పరిశీలించారు, దాడిలో గాయపడ్డ సిబ్బందిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పాలకీడు మండల పరిధి డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు కార్మికులు కొంతమంది అక్రమంగా గుమికూడి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫ్యాక్టరీ యజమాన్యం ద్వారా పాలకవీడు ఎస్సై కు సమాచారం అందింది దీనిపై స్పందించిన ఎస్సై ఫ్యాక్టరీ వద్దకు తన సిబ్బందితో కలిసి వచ్చి అక్కడ గుమికూడిన 100 నుండి 150 మంది నిర్మాణ పనివారిని గుర్తించారు. ఉత్తరప్రదేశ్ కు చెందిన వినోద్ అనే 48 సం.రాలు అనే కార్మికుడు ఆదివారం రోజున పనికి సెలవు ఉండడంతో క్వార్టర్స్ నందు బట్టలు ఉతికే సమయంలో స్టాక్ వచ్చి పడిపోయాడు ఇతనిని అందుబాటులో ఉన్న సిబ్బంది గమనించి అతనికి మెడికల్ సహాయం అందించి మెరుగైన చికిత్స కోసం మిర్యాలగూడ నందు మ్యాక్స్ క్యూర్ హాస్పిటల్ కు తరలించడం జరిగినది, అక్కడినుండి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అతను అప్పటికే మరణించాడు అని నిర్ధారించారు. వినోద్ మృతి పై ఎలాంటి అనుమానం లేదని తోటి కార్మికులు అతని స్నేహితులు తెలపగా అంబులెన్స్ ఏర్పాటు చేసి ఇక్కడి నుండి మృతదేహాన్ని యూపీకి తదుపరి కార్యక్రమాల నిమిత్తం పంపించడం జరిగినది. దీనికి సంబంధించి కొంతమంది వ్యక్తులు యజమాన్యాన్ని డబ్బులు అడగాలన్న ఉద్దేశంతో సోమవారం రోజు ఇక్కడ గుమిగూడగా పోలీసు వారికి సమాచారం అంది రావడం జరిగింది. పోలీసులు రాగానే గర్షన్ జరిగి గుంపులోని కొంతమంది అనుమానితులు పోలీసులపై రాళ్లతో దాడికి పాల్పడ్డారు ఎస్ఐ కోటేష్ కి, ఒక హెూంగార్డు ఒక కానిస్టేబుల్ కి గాయాలయ్యాయి, పోలీస్ వాహనం ఒకటి ధ్వంసమైనది. ఈ ఘటనలో పోలీసు వారిపై దాడికి పాల్పడి విధులకు ఆటంకం కలిగించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. వీరిని గుర్తించి త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. కార్మికులకు ఏదైనా సమస్యలు ఉంటే లేబర్ చట్టాల ప్రకారం కార్మిక చట్టాల ప్రకారం పరిశ్రమల చట్టాల ప్రకారం సమస్యలను పరిష్కరించుకోవాలి తప్ప



ఎలాంటి దాడులకు పాల్పడకూడదని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆకారంతో జిల్లాలో పరిశ్రమలను స్వేచ్ఛగా నిర్వహించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ భద్రత కల్పిస్తుందని ఎస్పీ అన్నారు. అనుమానితులపై జిల్లా పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు నిఘా ఉంచినదని, ఫింగర్ ప్రింట్ స్కానర్స్ తో తనిఖీలు నిర్వహిస్తుందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు వచ్చే లేబర్, కార్మికుల యొక్క వివరాలు నమోదు చేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ నిర్వహణ యజమాన్యం, స్పెషల్ బ్రాంచి ఇన్స్పెక్టర్ రామారావు, కోదాడ రూరల్ సి ఐ. ప్రతాప్ లింగం, మునగాల సి ఐ రామకృష్ణా రెడ్డి, స్థానిక ఎస్ ఐ కోటేశ్, గరిడేపల్లి ఎస్సై నరేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

ఆర్థికఇబ్బందులతో బాధపడుతున్న దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేసి కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. కోదాడ పట్టణానికి చెందిన బాడిశ సత్యనారాయణ అనే వ్యక్తి పుట్టుకతో ఒక కాలు పోగా, మధ్యలో రోడ్డు ప్రమాదంలో మరొక కాలు కోల్పోయాడు. దీంతో ఇంట్లో నుంచి కదలలేని పరిస్థితి. కుటుంబ భారాన్ని పోషించేందుకు చేతుల సాయంతో కుట్టుమిషన్ నేర్చుకున్న సత్యనారాయణ రోజు ఇంటి నుంచి మిషన్ దగ్గర రావడానికి ట్రై సైకిల్ లేకపోవడంతో ఆటోకి రోజుకు 200 రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. సత్యనారాయణ దుస్థితిపై పత్రికల్లో కథనాలు రావడంతో స్పందించిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి దివ్యాంగుడికి తన సొంత ఖర్చులతో ట్రై సైకిల్ కొనుగోలు చేశాడు. తన అతని ఇంటికెళ్లి ట్రైసైకిల్ అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బిజెపిలో చేరిక.....

**మోతె సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి )**



సూర్యాపేట జిల్లా మోతె మండలం మామిళ్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్,గట్టి కొప్పుల వీరారెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు,సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో బిజెపిలో చేరారు. ఆయనతో పాటు సిరికొండ గ్రామానికి చెందిన దామిడి గోపాల్ రెడ్డి కూడా కాషాయపు కండువా కప్పుకున్నారు.

## కనుముక్కుల గ్రామం - ఎంపీడీఓ కార్యాలయంకు పాదయాత్ర- సీపీఎం

– భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 25న మండలంలోని కనుముక్కుల గ్రామం నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి



పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ నీరు మొత్తం రోడ్డు మీదకు వచ్చి రోడ్డు గుంతలమై పాకురు వచ్చి ప్రయాణికులు గాయాల పాలవుతున్నారని, మురుగునీరు మొత్తం రోడ్డుమీదికి రావడం వల్ల దుర్వాసన వస్తున్నాడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య, నాయకులు కోట జనార్దన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జంగారెడ్డి, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత చలమల్ల కృష్ణారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బిట్టు సత్యనారాయణ తల్లి బిట్టు అండాలు దశదిన కర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిట్టు అండాలు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాసమల్ల యాదయ్య, వంగూరు సత్తయ్య, చిలివేరు నరసింహా, చెక్క నరసింహా, మీనుగు గోపాల్, హరికృష్ణ, టిఆర్ఎస్ నాయకుడు సింగిల్ విండో మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షానికి కోడి పిల్లల మృతి

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం ఆకస్మికంగా కురిసిన భారీ వర్షానికి రాచకొండ రమేష్ కు చెందిన కోడి పిల్లలు చెందాయి. భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లాయి. కోళ్ల ఫారం లోకి భారీ ఎత్తున నీళ్లు రావడంతో ఫారం లో ఉన్న వందలాది కోడి పిల్లలు మృతి వాతపడ్డాయి. రైతు రాచకొండ రమేష్ కు తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదు కోవాలని కాంగ్రెస్ నాయకుడు మందుగల బాలకృష్ణ కోరారు.



# ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యం

బాధితులకు సత్వర న్యాయం

జరిగే విధంగా పనిచేయాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్గొండ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)

సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 37 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# అభివృద్ధి చేసిన విత్తనాలతో అధిక దిగుబడి

వ్యవసాయ శాస్త్రవేత్త పి శ్రీ ధర్

పాలకీడు, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి): రైతులకు పరిశోధన కేంద్రం లో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి వస్తుంది అని డాక్టర్ వి .శ్రీధర్ సీనియర్ శాస్త్ర వేత్త వ్యవసాయ పరిశోధన స్థానం, కంప సాగర్ అన్నారు. సోమవారం పాలకీడు మండలం లో పాలకీడు, ఎల్లాపురం గ్రామాలలో పర్యటించారు. పరిశోధన కేంద్రం లో అభివృద్ధి చేసిన నాణ్యమైన వరి, పెసర విత్తనాలను సరఫరా చేసి విత్తనోత్పతి ప్రోత్సహించేందుకు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యం లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామం లో ముగ్గురు రైతుల పొలాల్లో నాటిన పంటలను పరిశీలించారు. వరిలో చీడ పీడల నివారణ చర్యలు తీసుకోవాలని, బెరుకులని తీసి విత్తన అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. వరిలో ఆకు మచ్చ తెగులుకు సాఫ్ 2.5 గ్రాములు ఒక లీటర్ నీటికి, సుడిదోమ ప్రారంభ దశలో నివారణకు పై మెట్రో జాయిన్ 0.6 గ్రాములు ఒక లీటర్ నీటికి, యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరారు. బ్యాక్టీరియా ఎండాకు తెగులు నివారణకు కాపర్ హైడ్రాక్సైడ్ 2.0 గ్రాములుం స్టెప్టోమైసిన్ సల్ఫేట్ 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి వరి దుబ్బు చేసే దశలో మాత్రమే పిచికారి చేయాలి.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి కళ్యాణ్ చక్రవర్తి, రైతులు రాగిరెడ్డి వీరారెడ్డి, జిన్నా రెడ్డి వెంకటరెడ్డి, కొండా శ్రీను, మాతంగి వేణు, కొండ నవీన్ పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ ఎస్ వి ఈవెంట్ క్యాటరింగ్స్ ప్రారంభం

అన్ని శుభకార్యాలకు రుచికరమైన, క్యాటరింగ్

ప్రజల మన్నలు పొందాలి

మాజీ ఎమ్మెల్యే

కంచర్ల భూపాల్ రెడ్డి




నల్గొండ టౌన్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)

శ్రీ ఎస్ వి ఈవెంట్ మరియు క్యాటరింగ్స్ ను నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వీటి కాలనీ లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ ఎస్ వి ఈవెంట్ మరియు క్యాటరింగ్స్ ను ప్రాంభించారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ.. అందరికీ అందుబాటులో ఉండే ప్రదేశంలో ఏర్పాటు చేశారని మంచి నాణ్యతతో వివాహ వేడుకలకు ఉద్యోగ విరమణ ఫ్యామిలీ ఫంక్షన్ ,బర్త్ రిటైర్మెంట్, కార్పొరేషన్ మీటింగ్లకు మరియు అన్ని శుభకార్యాలకు మంచి రుచికరమైన, క్యాటరింగ్ పరిశుభ్రమైన వంటలు సరసమైన ధరలకు ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజల మన్నలు పొందాలని యజమానులను కోరారు. శ్రీ ఎస్ వి క్యాటరింగ్స్ యజమానులు, తుమ్మల గోవిందరెడ్డి, పసునూరు అవినాష్ గుప్తా,లతోపాటు మాజీ కౌన్సిలర్ గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కారింగు జానయ్య, పెటిక కరుణ జయరాజ్, వెండి చంద్రశేఖర్ రెడ్డి, సురేష్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతా నవరాత్రి ఉత్సవాలు,బతుకమ్మ సంబరాలు శాంతియుతంగా జరుపుకోవాలి

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు

జరగకుండా చూసుకోవాలి

యువతులపై వేధింపులు, ఈవ్ టీజింగ్ లపై

పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా

మండపాల దగ్గర బాధ్యత కలిగిన ఇద్దరు

వ్యక్తులు 24లి7 ఉండాలి

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్



నల్గొండ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)

జిల్లాలోని దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు మరియు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు తీసుకోవడం జరిగిందని ఎస్పి తెలిపారు.బతుకమ్మ సంబరాలలో మహిళలు,యువతులపై వేధింపులు, ఈవ్ టీజింగ్ లపై పోలీస్ శాఖ ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందినీ, ఎవరైనా ఆకతాయిలు ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు.జిల్లాలో దుర్గాదేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత విగ్రహాలను జిల్లాలో దాదాపు 200 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండపాల దగ్గర ఆర్గనైజర్స్ బాధ్యత కలిగిన ఇద్దరు వ్యక్తులు 24లి7 ఉండాలని వారు మండపాల దగ్గర అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. మండపాల దగ్గర పోలీస్ పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీసులు తనిఖీ చేయు సమయాలలో ఆర్గనైజర్స్ సహకరించాలని కోరారు. భక్తులకు క్యూలైన్స్ ఏర్పాటు చెయ్యాలి అని అన్నారు. అలాగే మండపాల దగ్గర ఏలాంటి ప్రమాదలు జరగకుండా ఫైర్ సేఫ్టీ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. డీజే లకు పర్మిషన్ లేవని అన్నారుప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ కోరారు.

# ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రికి భారీగా ఏర్పాటు

యాప్‌ను ఉపయోగించుకోవాలన్న ఇవో

విజయవాడ,

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో దసరా ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకూ జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతోపాటు-దేశ విదేశాల నుంచి కనీసం 18 లక్షల మంది భక్తులు రావొచ్చని అధికారుల అంచనా. 11 రోజుల్లో.. 11 రూపాల్లో అమ్మవారు దర్శనమిస్తారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది వేడుకల నిర్వహణలో సాంకేతికతను పెద్దఎత్తున వినియోగిస్తున్నట్లు ఆలయ ఈవో వి.కె.శీనానాయక్ తెలిపారు. 'దసరా-2025' యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని, భక్తులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూలా నక్షత్రం సందర్భంగా సెప్టెంబరు 29న సోమవారం సరస్వతీ దేవి రూపంలో దర్శనమిచ్చే దుర్గమ్మను ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 గంటల మధ్యలో దర్శించుకుంటారు. అదేరోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అమ్మవారు సోమవారం బాలా త్రిపురసుందరీ దేవి రూపంలో దర్శనమిచ్చారు. మొదటి రోజు భక్తులను ఉదయం 9 నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శనాలకు అనుమతించారు. రెండో రోజు నుంచి తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చు. భక్తుల కొంగుబంగారమైన విజయవాడ కనకదుర్గమ్మకు 12 రకాల మంగళసూత్రాలున్నాయి. వీటిని దసరా సహా ఇతర ఉత్సవాల సమయంలో అలంకరిస్తుంటారు.